క్లుప్తంగా

మాకు న్యాయం చేయండి

● కలెక్టర్‌కు దళితుల విజ్ఞప్తి

మార్కాపురం రూరల్: మార్కాపురం పట్టణ శివారులో తమకు చెందిన సర్వే నంబరు 206/బిలో 1.45 ఎకరాల భూమిని ఆక్రమించుకుని కులం పేరుతో దూషిస్తున్నారని తమకు న్యాయం చేయాలని సోమవారం మార్కాపురం వచ్చిన కలెక్టర్ తమీమ్ అన్సారియాకు బూదాల సతీష్, వరికుంట్ల శ్రీనివాసులు ఫిర్యాదు చేశారు. మార్కాపురం మండలం బోడపాడు గ్రామానికి చెందిన వేల్పుల మరియదాసు భార్య వేల్పుల కుమారి వారి కుమారుల ద్వారా తాము ఈ స్థలాన్ని గతేడాది కొనుగోలు చేశామని, అయితే పట్టణానికి చెందిన పోరెడ్డి నాగిరెడ్డి ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని తెలిపారు.

యర్రగొండపాలెంలో ఎస్టీ బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని విద్యార్థులు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. హాస్టల్ లేకపోవడంతో రోజూ గ్రామాల నుంచి రావాలంటే ఇబ్బంది పడుతున్నామని, తమ సమస్య తీర్చాలని కోరారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



నగదు అందజేస్తున్న నాగేశ్వరరావు

పొదిలి: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మృతుల కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థికసాయం సోమవారం అందజేశారు. స్థానిక పాత పంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న ఎస్టీ కాలనీకి చెందిన కొమ్ముల షడ్రక్, పేరం సుబ్బయ్య మృతి చెందారు. కుటుంబ సభ్యుల అభ్యర్థన మేరకు, కుటుంబాల పేద దరికాన్ని దృష్టిలో ఉంచుకుని అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సాయం అందజేసినట్లు సంస్థ సభ్యులు తెలిపారు. మృతదేహాలను సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబాల సభ్యులకు రూ.5 వేల చొప్పున నగదును సంస్థ అధ్యక్షుడు సామంపూడి నాగేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ కాటూరి వెంకట నారాయణ, జిల్లా అధ్యక్షుడు కె.యల్లమందారెడ్డి, కార్యదర్శి బండి అశోక్, షేక్. బాజీ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కోటి కుంకుమార్చన



పూజల్లో పాల్గొన్న మహిళా భక్తులు

పొదిలి: స్థానిక శ్రావణి ఎస్టేట్‌లోని శ్రీలక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో సామూహిక కోటి కుంకుమార్చన పూజలు భక్తిశ్రద్ధలతో సాగుతున్నాయి. పదో రోజు సోమవారం నిర్వహించిన పూజల్లో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉభయదాతలను ఘనంగా సత్కరించారు. ఆలయ అర్చకులు దీవి శ్రీకాంత్ భట్టర్, సలహాదారులు మురళీ కృష్ణమాచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు యక్కలి శేషగిరిరావు, ఎస్.నాగేశ్వరరావు, పెరుమాళ్ల భాస్కర్, సాయి, మల్లయ్య, పొనుగుపాటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల సమష్టి కృషితో మండలాభివృద్ధి

కొమరోలు: అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టి కృషితోనే మండలం అభివృద్ధి చెందుతుందని గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ కామూరి అమూల్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ శాఖల అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. వివిధ సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో ఎలాంటి సమస్య ఉన్నా తనకు తెలియజేయాలని, అవసరమైతే నిధులు కేటాయించి అభివృద్ధి పరుస్తారని తెలిపారు. ఎంపీడీఓ నరసింహారావు, తహసీల్దార్ మల్లికార్జునరావు పాల్గొన్నారు.

స్టూడెంట్ కిట్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే

కొమరోలులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సోమవారం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి స్టూడెంట్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద విద్యార్థుల విద్య కోసం ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైనవిద్యను అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకుని చక్కగా చదువుకోవాలని తెలిపారు.

నిత్యావసరాల పంపిణీ

కొమరోలు: మండలంలోని సర్వీరెడ్డిపల్లె గ్రామానికి చెందిన కలగొట్ల పిచ్చయ్య అనే వృద్ధుడు కొంతకాలంగా పక్షవాతానికి గురై మంచానికి పరిమితమయ్యాడు. విషయం తెలుసుకున్న కొమరోలుకు చెందిన దివ్య హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం సర్వీరెడ్డిపల్లె గ్రామానికి వెళ్లి పిచ్చయ్యకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. పేదవారికి ఎలాంటి అవసరం ఉన్నా తమ స్వచ్ఛంద సంస్థను సంప్రదించాలని తెలిపారు. స్వచ్ఛంద సంస్థ సభ్యులు లొక్కు శరత్ బాబు, చిన్నపీరయ్య, సిద్ధయ్య పాల్గొన్నారు.





బేస్తవారిపేట: కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి



మార్కాపురం పాతబస్టాండ్‌లో కేక్ కట్ చేస్తున్న అన్నా రాంబాబు, పార్టీ నాయకులు

జన హృదయ నేత వైఎస్సార్

- వాడవాడలా దివంగత సీఎం వైఎస్సార్ జయంతి
- ఘన నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు
- మార్కాపురం, గిద్దలూరులో సేవా కార్యక్రమాలు



బేస్తవారిపేట: జంక్షన్‌లో వైఎస్సార్ విగ్రహానికి గజమాలను వేస్తున్న మాజీ ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి



చినారికట్ల జంక్షన్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఉడుముల



పొదిలి పెద్ద బస్టాండ్ సెంటర్‌లో విగ్రహానికి నివాళులర్పిస్తున్న ముస్లిం నాయకులు

మార్కాపురం: ప్రజల హృదయాల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చిరస్థాయిగా నిలిచిపోయారని వైఎస్సార్ సీపీ ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. దివంగత సీఎం వైఎస్సార్ జయంతిని సోమవారం మార్కాపురం పట్టణ, రూరల్, తర్లుపాడు, కొనకనమిట్ల, పొదిలి మండలాల్లో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళుర్పించారు. డాక్టర్ వైఎస్సార్ చిత్రపటానికి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డితోపాటు మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు తదితరులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. స్థానిక స్ఫూర్తి వెల్ఫేర్ దివ్యాంగుల పాఠశాలలో చిన్నారులకు స్వీట్లు, భోజనం అందించారు. వైఎస్సార్ అందించిన సేవలను చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, అన్నా రాంబాబు తదితరులు కొనియాడారు.

స్థానిక పాత బస్టాండ్, తూర్పు వీధిలోని వైఎస్సార్ విగ్రహాలకు మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ మీర్జా షంషేర్ ఆలీబేగ్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, ఏఎంసీ మాజీ చైర్మన్లు గుంటక సుబ్బారెడ్డి, జి.శ్రీనివాసరెడ్డి, జేసీఎస్ నియోజకవర్గ కన్వీనర్ పత్తి రవిచంద్ర, కౌన్సిలర్లు బుశ్శెట్టి, సిరాజ్, కె.నగేష్, హర్షిత బాబి, కొత్త కృష్ణ, గుంటక వెంకటరెడ్డి, కేవీ రమణారెడ్డి, సుబ్బారెడ్డి, పోలిరెడ్డి, మురారి వెంకటేశ్వర్లు, కె.రామలక్ష్మమ్మ, కరీముల్లా, మారంరెడ్డి కిట్టు, ఎం శ్రీనివాసులు, పత్తి కృష్ణ, కరీంబాషా, ఉస్మాన్, బొగ్గరపు శేషయ్య, ముత్తారెడ్డి వెంకటరెడ్డి, గుంటక చెన్నారెడ్డి, గాయం శ్రీనివాసరెడ్డి, దొడ్డ భాగ్యలక్ష్మి నాగిరెడ్డి, కురాటి చెన్నకేశవులు, బుదాల సతీష్, వై.రంగయ్య, కె.శివారెడ్డి, రోజ్‌లిడియా, అమీరుల్లాఖాన్, సుంకయ్య, వాల్మీకి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎస్.కొండయ్య, పి.విజయలక్ష్మి, దుర్గ, తుమ్మా వెంకటరెడ్డి, కరీంసా, ఆసీఫ్‌ఖాన్ పూలమాలలు వేశారు. తూర్పువీధిలో జయంతి కార్యక్రమంలో గుంటక పాపిరెడ్డి, గుంటక శివారెడ్డి, ప్రశాంత్, అనీల్, షెక్షావలి తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్: మార్కాపురం మండలంలోని గజ్జలకొండలో జెడ్పీటీసీ నారు బాపన్‌రెడ్డి ఆధ్వర్యంలో, తిప్పాయపాలెంలో ఎంపీపీ బండి లక్ష్మీదేవి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో, వేములకోట సర్పంచ్ గంజి రాజేశ్వరి ఆధ్వర్యంలో, కొండేపల్లి ఎంపీటీసీ కుందురు మల్లారెడ్డి ఆధ్వర్యంలో, భూపతిపల్లిలో సర్పంచ్ లాజర్ ఆధ్వర్యంలో, దరిమడుగు గ్రామంలో మాజీ జడ్పీటీసీ జవ్వాజి రంగారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్సార్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పెద్దనాగులవరం గ్రామంలో సర్పంచ్ ఓర్సు వీరనారాయణ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పేతురు, నాసర్‌వలి, శ్రీనివాసరెడ్డి, లోక్‌నాథ్‌రెడ్డి, ఓర్సు రమణయ్య, ఓర్సు ఏడుకొండలు, తురక బాల అంకయ్య, ఓర్సు వెంకటేశ్వర్లు, తురకా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలోని స్ఫూర్తి వెల్ఫేర్ మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో వైఎస్సార్ చిత్రపటానికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సయ్యద్ జావీద్ అన్వర్ నివాళులర్పించారు. కార్యక్రమంలో శీలం రామకృష్ణారెడ్డి, అబ్దుల్‌కలాం, మహమ్మద్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

పొదిలి: పొదిలి పట్టణంలో వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి మాట్లాడుతూ.. వైఎస్సార్ ఆశయ సాధనే ఆయనకు మనమిచ్చే ఘన నివాళిగా పేర్కొన్నారు. వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. విశ్వనాథపురంలో పార్టీ నాయకులు యక్కలి శేషగిరిరావు, మందలపు శ్రీనివాసరెడ్డి, శింగారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, వర్షం ఫిరోజ్, మాజీ కోఆప్షన్ సభ్యులు మస్తాన్‌వలి, మహబూబ్ బాష, ముల్లా జాకీర్, రాములేటి మస్తాన్‌వలి, బుచ్చనపాలెం యేబు, కలశం అంజిరెడ్డి, నాయబ్‌రసూల్ తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురం అడ్డరోడ్డు సెంటర్‌లోని విగ్రహానికి కంభాలపాడు మాజీ సర్పంచ్, బీసీ సెల్ నాయకులు పులిగొర్ల శ్రీనివాసరావు పూలమాలల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు మల్లాపురం నరసింహులు, బోనం బ్రహ్మారెడ్డి, బోనం వెంకటేశ్వరరెడ్డి, వెంకటరావు, యేసోబు, యువ నాయకులు సురేష్, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే పెద్ద బస్టాండ్ సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి ముస్లిం మైనారిటీ యువకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ వార్డు సభ్యుడు బాషబూ, నాయబ్‌రసూల్, ఫిరోజ్, మహబూబ్ బాష, బాష తదితరులు పాల్గొన్నారు. కాటూరివారిపాలెంలోని వైఎస్సార్ విగ్రహానికి అద్వానీ, వెంకటరావు, మాజీ ఎంపీటీసీ ఏడుకొండలు, గంజే శ్రీను, వై.కొండలు, ఈగలపాడు సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి దారం యోగిరెడ్డి, బిజ్జం హనుమంతరెడ్డి, వెలుగు నరసింహారావు, వెలుగు వెంకట నారాయణ నివాళులర్పించారు.

కొనకనమిట్ల: మహానేత వైఎస్సార్ పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి కొనియాడారు. చినారికట్ల జంక్షన్‌లో పార్టీ నాయకులు ఉడుముల గురవారెడ్డి, ఏలూరి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో మహానేత విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, మాజీ ఎంపీపీ మాదాల బ్రహ్మయ్య యాదవ్, సర్పంచ్ అనురాధ వెలుగొండయ్య, ఎంపీటీసీ ధనలక్ష్మి బంగారురెడ్డి, యూత్ నాయకులు కంది బాలవెంకటరెడ్డి, ఇళ్లూరి బాలకృష్ణారెడ్డి, ఇమాంసా సాహెబ్, నరేంద్ర, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. పాతపాడులో సర్పంచ్ దొంతిరెడ్డి జయమ్మ చినరామిరెడ్డి, వెంకటరెడ్డి, కొత్తపల్లిలో సర్పంచ్ గొలమారి భవాని తిరుపతిరెడ్డి, సంజీవరెడ్డి, వెంగళపల్లిలో మోరా చిన్నారెడ్డి, నాగిరెడ్డిపల్లిలో బైరెడ్డి కొండారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చినారికట్ల జంక్షన్‌లో ఉన్న టవర్‌పై వైఎస్సార్ సీపీ జెండాను ఉడుముల నరేంద్ర, కోటిరెడ్డి రెపరెపలాడించారు.

తర్లుపాడు: తర్లుపాడు బస్టాండ్ సెంటరులో వైఎస్సార్ విగ్రహానికి ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. కోఆప్షన్ సభ్యులు అక్బర్ అలీ, మీర్జపేట సర్పంచ్ కాశయ్య, వైఎస్సార్ పాలనను గుర్తు చేశారు. వేణుగోపాలస్వామి ఆలయంలో డాక్టర్ వైఎస్సార్, ముఖ్యమంత్రి జగన్ కుటుంబ సభ్యులపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ పి.వరాలు, వైస్ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ వి.అంకమ్మ, కేతగుడిపి గ్రామ సర్పంచ్ పెద్ద మస్తాన్, గొల్లపల్లి సర్పంచ్ రామిరెడ్డి, ఎంపీటీసీ పార్వతి రమేష్‌రెడ్డి, పార్టీ నాయకులు కె.రామకృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, శేషయ్య, ముసలయ్య, బ్రహ్మయ్య, ఎబినేజర్ తదితరులు పాల్గొన్నారు. కలుజువ్వలపాడులో గ్రామ పార్టీ అధ్యక్షులు మందా కొండారెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ శిఖామణి, ఎంపీటీసీ తిరుపతిరెడ్డి, నాయకులు అక్కాలు, రాగసముద్రం సర్పంచ్ రమణారెడ్డి, వైస్ సర్పంచ్ శాంతారావు తదితరులు నివాళులర్పించారు. మీర్జపేటలో సర్పంచ్ మీరయ్య ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. పార్టీ నాయకులు వెలుగొండారెడ్డి, దేవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, శేషయ్య తదితరులు పాల్గొన్నారు. తుమ్మలచెరువులో సర్పంచ్ షాజహాన్ రసూల్ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తాడివారిపల్లిలో సర్పంచ్ జాన్‌రత్నం ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జనార్దన్‌రెడ్డి, రత్తయ్య తదితరులు పాల్గొన్నారు. నాగెళ్లముడుపులో జేసీఎస్ కన్వీనర్ రామాంజనేయులరెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ తిరుమల బాలసుబ్బమ్మ, వైస్ సర్పంచ్ సీహెచ్ వెంకటేశ్వర్లు వైస్ ఎంపీపీ కందుల సుజాత తదితరులు వైఎస్సార్‌కు నివాళులర్పించారు.

బేస్తవారిపేట: దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఇరు రాష్ట్రాల్లో ప్రతి ఇంట్లో ఒక కుటుంబ సభ్యుడిగా చిరస్థాయిగా వారి హృదయాల్లో నిలిచారని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ గిద్దలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. సోమవారం వైఎస్సార్ జయంతి సందర్భంగా బేస్తవారిపేట బస్టాండ్, జంక్షన్, కోనపల్లె అడ్డరోడ్డులోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి భారీ కేక్‌లను కట్ చేశారు. స్వర్ణయుగంగా సాగిన వైఎస్సార్ పాలనలో ప్రతి కుటుంబం సంతోషంగా ఉందన్నారు. వైఎస్సార్ పాలన స్ఫూర్తిగా వైఎస్ జగన్ అన్న నిష్పక్షపాతంగా కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించారన్నారు. ఇరు తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా ఉన్నాయంటే వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలే కారమణమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, జెడ్పీటీసీ బీవీ రాజయ్య, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కొండా రఘునాథరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు డి.ఖాజామీయా, గుంటి స్వప్న, ఎంపీటీసీలు మల్లెల శేఖర్‌రెడ్డి, కుంపటి సురేష్, దగ్గుబాటి బాలరంగయ్య, పి.నారాయణ, వెన్నా వెంకట లక్ష్మమ్మ, మాజీ ఎంపీపీ పి. వెంకటరాజు, మాజీ జెడ్పీటీసీ తాతపూడి ఐజయ్య, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి పెరుమారెడ్డి ఈశ్వరరెడ్డి, మాజీ సైనికుల సంక్షేమ సంఘ అధ్యక్షుడు బొల్లా బాలిరెడ్డి, సర్పంచ్‌లు నర్రా వెంకట రమణారెడ్డి, మాజీ సర్పంచ్ కొండా వెంకటరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ టీవీఎస్‌పీ శర్మ, రైతు అడ్వైజర్ కమిటీ మండల చైర్మన్ ఆవుల కోటారెడ్డి, నాయకులు భీమయ్య యాదవ్, బిక్కా పోలిరెడ్డి, అల్లూరయ్య, శ్రీరాములు, గాలెయ్య, సిద్ధయ్య, మాజీ ఎంపీటీసీ కారెపోతుల రంగయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.



చినారికట్ల జంక్షన్‌లో పార్టీ జెండా కడుతున్న నరేంద్ర, కోటిరెడ్డి

రాచర్ల: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని జెడ్పీటీసీ పగడాల దేవి అన్నారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యేలం మురళీకృష్ణ అధ్వర్యంలో సోమవారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి నిర్వహించారు. స్థానిక బస్‌స్టాండ్‌లోని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు నియోకవర్గ సమన్వయకర్త కేపీ నాగార్జున రెడ్డి పిలుపుమేరకు వైఎస్సార్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పగడాల శ్రీరంగం మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేద ప్రజలకు సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశ పెట్టి అమలు పరిచారన్నారు. అనంతరం నిరుపేదలకు అరటి పండ్లను పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ చిట్టెం ఎలీశమ్మ, చోళ్లవీడు, ఆకవీడు ఎంపీటీసీలు సుబ్బారాయుడు, నందం రవి, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ డాక్టర్ బాషా, నాయకులు చిట్టెం మార్క్, పాపిరెడ్డి, యల్లా చంద్ర, పాండురంగారెడ్డి, ఇబ్రాహిం పాల్గొన్నారు.

కొమరోలు: పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సోమవారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. జెడ్పీటీసీ సారె వెంకటనాయుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ వెంకటనాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి పథంలో నడిపించారని, ఆయన బాటలోనే వారి కుమారుడు వైఎస్సార్ సీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లారని పేర్కొన్నారు. ఎంపీటీసీలు షేక్ సుభాని, తిరుపతిరాజు, వైఎస్సార్ సీపీ నేతలు మోహన్‌రెడ్డి, వెంగయ్య చౌదరి పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: దివంగత నేత వైఎస్సార్ జయంతి సోమవారం మాజీ ఎమ్మెల్యేలు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కేపీ నాగార్జునరెడ్డిల ఆధ్వర్యంలో రాచర్ల గేటు సెంటర్‌లో వైఎస్సార్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి వైఎస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ భౌతికంగా మన మధ్య లేకున్నా ఆయన ఆశయాలు ఎప్పటికీ మనకు గుర్తుంటాయన్నారు. ఆయనపై అభిమానం ఎప్పటికి చెరిగిపోనిదన్నారు. వైఎస్సార్ పాలనలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎన్నో ప్రయోజనాలు పొందారన్నారు. కార్యకర్తలకు అండగా ఉండేందుకు త్వరలో ఒక సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. కార్యకర్తలకు, నాయకులకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందన్నారు. కేపీ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఎప్పటికి చిరస్మరణీయులే అని కొనియాడారు. ఆ మహానుభావుడిని ఈ విధంగా గుర్తు చేసుకోవడం మన అందరి అదృష్టంగా భావించాలన్నారు. కనీవిని పరిపాలన చేసిన దేశ చరిత్రలో చెరగని ముద్ర వేసుకున్నాడన్నారు. ఎంపీపీ కడప లక్ష్మి, వైఎస్సార్ సీపీ యువజన నాయకుడు వేమిరెడ్డి రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ కడప వంశీధరరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు పూలి రామకృష్ణారెడ్డి, కౌన్సిలర్ మానం బాలిరెడ్డి, డాక్టర్ భూమా నరసింహారెడ్డి, కంభం మాజీ ఏఎంసీ చైర్మన్ చెన్నారెడ్డి, సచివాలయం కన్వీనర్ ఈశ్వర్‌నాయుడు, నాయకులు గురుప్రసాద్ యాదవ్, సీఆర్‌ఐ మురళి, పగడాల రంగసాయి, పాలుగుళ్ల నరసింహారెడ్డి, పోలేపల్లె శివ, మత్తయ్య, నాసరి శ్రీను, భాస్కర్‌రెడ్డి, ఎదురు శ్రీనివాసరెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

కంభం: ప్రజల గుండెల్లో వైఎస్సార్ చిరస్థాయిగా నిలిచిపోయారని మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. సోమవారం కందులాపురం కూడలిలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి, జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి, వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. పేదప్రజల సంక్షేమమే ధ్యేయంగా దివంగత నేత వైఎస్సార్ పనిచేసారన్నారు. గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. హజరత్‌గూడెం గ్రామంలో సర్పంచ్ మహబూబ్ పీరా ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించిన అనంతరం కేక్ కట్ చేసారు. ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నెమలిదిన్నె చెన్నారెడ్డి, మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, సర్పంచులు పల్నాటి బోడయ్య, బత్తుల తిరుపాలమ్మ (రజని), మద్దు శ్రీనివాస్, రసూల్, ఎంపీటీసీలు ఆనంద్, రఫీ, నాగరాజు, రామ్మూర్తి, హసీనా, సయ్యద్ సలీం, ఉప సర్పంచి సయ్యద్ ఖాసిం, నాయకులు చేగిరెడ్డి ఓబుల్ రెడ్డి, వరికుంట్ల సుబ్బారావు, పెద్ద కోటేశ్వరరావు, శరభారెడ్డి, సబ్బసాని సాంబశివారెడ్డి, నాయకులు,/ాగభూషణం, మధు, శివారెడ్డి, ఇర్ఫాన్, సుభాష్, మధు పాల్గొన్నారు.

అర్ధవీడు (బేస్తవారిపేట): మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్ జయంతిని సోమవారం వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. అర్ధవీడు, బొల్లుపల్లె, నాగులవరం, బోగోలు గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. కేక్ కట్ చేసి వైఎస్సార్ జయంతి జరుపుకున్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



గిద్దలూరు: వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి



అర్ధవీడులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు



కంభంలో అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్



కొమరోలు: వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ సారె వెంకటనాయుడు



పొదిలిలో కేక్ కట్ చేస్తున్న చెన్నారెడ్డి తదితరులు



కొత్తపల్లిలో మహానేతకు నివాళులు



కాంగ్రెస్ నాయకులు..



దరిమడుగులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జవ్వాజి రంగారెడ్డి, నాయకులు



తర్లుపాడులో వైఎస్సార్ విగ్రహానికి నేతల నివాళి



రాచర్లలో అరటిపండ్లను పంపిణీ చేస్తున్న శ్రీరంగం, పార్టీ నాయకులు